# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 149

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | సోమవారం 18 నవంబర్ 2024 | పేజీలు 5


## లక్ష్ ఛాంపియన్ ట్రోఫీ



పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, లక్ష్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ ముస్తాఖ్ అలీ యువతలో చైతన్యం తీసుకురావడానికి లక్ష్ ఛాంపియన్ ట్రోఫీ పేరుతో క్రికెట్ పోటీలను నిర్వహించారు. కరీంనగర్ బైపాస్ వద్దగల అహ్మద్ ఈద్గా ప్రాంగణంలో 'సే నో టు డ్రగ్స్ - సే ఎస్ టు ఫిట్నెస్' స్ఫూర్తిని యువతలోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో సాగిన ఈ పోటీలో పాత కరీంనగర్, వరంగల్ జిల్లాల నుండి 16 టీమ్స్ పాల్గొన్నాయి. ఇందులో విన్నర్‌గా వీఆర్ -XI, రన్నర్‌గా హందాన్ - XI టీమ్స్ నిలిచాయి. విన్నర్‌గా నిలిచిన వారికి 12వేల నగదు బహుమతి, రన్నర్‌గా నిలిచిన వారికి 6వేల నగదు బహుమతితోపాటుగా ట్రోఫీని మహమ్మద్ ఆసిఫ్ చేతుల మీదుగా ప్రదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో మహమ్మద్ ఆసిఫ్, క్రికెట్ కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సకల కళా వల్లభుడు
# రవికుమార్

5

- నటనంటే ప్రాణం.. సమాజ హితమే ఆయన పరమావధి
- కవి, రచయిత, లఘు చిత్రాలలో ప్రత్యేక గుర్తింపు
- సమాజ సేవకుడిగా, పేదలకు అండ దండగా నిలుస్తున్న కానిస్టేబుల్

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

ఆయనకు నటనంటే ప్రాణం, ప్రజాసేవే ఆయన అభిమతం. ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగం. కవి, రచయిత, లఘు చిత్రాల నటుడు దీనికి తోడు సామాజిక బాధ్యత. స్వార్థ చింతనే ప్రధాన గుణంగా నడుస్తున్న ప్రస్తుత రోజుల్లో వృత్తిపరంగా, వ్యక్తిపరంగా సమాజ హితమే పరమావధిగా ముందుకు సాగుతున్న వ్యక్తి పసుల రవికుమార్. కరీంనగర్‌కు చెందిన రవికుమార్ పుట్టింది పేద కుటుంబంలో కావడంతో కష్టాసుఖాలు ఆర్ధాకలి రోజులు చవి చూసిన వాడిగా కష్టాల్లో ఉన్న పేదలకు చైతనైన సహాయాన్ని అందిస్తూ వారికి అండగా నిలుస్తూ అందరి మన్ననలు పొందుతు న్నాడు. స్వామి వివేకానంద దృష్టిలో మానవసేవకు అంకితం కావడం భగవంతుడి సేవతో సమానం. నిజమైన కర్మయోగి తోటి వారి పట్ల కరుణ, సహానుభూతితో సేవ చేయగలడని ఆయన విశ్వసించారు. అదే స్ఫూర్తితో రవికుమార్ అనేక మంది అభాగ్యులకు సహాయాన్ని, సహకారాన్ని, కరోనా సమయంలో అనాథలకు అన్నం అందించి వారికి అండగా నిలబడ్డారు.





# ఘనంగా లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు






కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః రాజ్యసభ సభ్యుడు, మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు టి.ఆర్.ఎస్. సీనియర్ నాయకులు అమరావతి సలీం ఆధ్వర్యంలో కరీంనగర్లో ఆది వారం ఘనంగా జరిగినాయి. తెలంగాణ చౌక్లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బి.ఆర్.ఎస్. జిల్లా అధ్యక్షులు జి.వి. రామక్రిష్ణరావు, నగరపాలక సంస్థ మేయర్ వై. సునీల్ రావు గారు, జెడ్పీ వైస్ చైర్మన్ గోపాల్ రావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్, బి.ఆర్.ఎస్. టౌన్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్ , టి.ఆర్.ఎస్. సీనియర్



నాయకులు అమరావతి సలీంలు, టి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేకును కట్ చేయడం జరిగినది. అనంతరం పేద విద్యార్థి చదువుకు ఆర్థిక ఇబ్బందులలో ఉన్న కరీంనగర్కు చెందిన ఈషాన్ బేగ్ ఉన్నత చదువుల కోసం అతని తల్లికి అమరావతి సలీం అందించిన ఆర్థిక సహాయం రూ?లు 51,000/- చెక్కును మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బి.ఆర్.ఎస్. జిల్లా అధ్యక్షులు, జి.వి. రామక్రిష్ణ రావు, జెడ్పీ వైస్ చైర్మన్ గోపాల్ రావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్, నగరపాలక సంస్థ మేయర్ సునీల్ రావు,బి. ఆర్.ఎస్. టౌన్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్ చేతుల మీదుగ అందజేశారు. అలాగే కెప్టెన్ జన్మదిన సందర్భంగా ఇక్కడే ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని వారు ప్రారంభించారు. రోడ్ పక్కన నివసించే వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెరాస ఆవిర్భావం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కె.సి.ఆర్. వెన్నంటే ఉన్న కెప్టెన్ లక్ష్మీకాంతరావు రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించారు. రాష్ట్ర అభివృద్ధి, జిల్లా అభివృద్ధిలో టి.ఆర్.ఎస్. పార్టీ అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని యువతరం నాయకులకు ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి సలీంతో పాటు కార్పొరేటర్ అశోక్ రావు,టి.ఆర్.ఎస్. నాయకులు నయీం, శౌకథ్ అలి, జి.మహేందర్, ఎ.రాజు, ఫిరోజ్, పాల్గొన్నారు.

## 19న దివ్యాంగులకు ఆటల పోటీలు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ఃమహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 19న మంగళవారం దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి తెలిపారు. వచ్చే నెల 3న దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఈ ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనాలనుకునే దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తో 19వ తేదీ ఉదయం 9 గంటలకు కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియానికి హాజరుకావాలని సూచించారు. అక్కడే పేరు నమోదు చేసుకొని పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. 10 నుండి 17 సంవత్సరాల వారికి జూనియర్ విభాగంలో, 18 నుండి 54 సంవత్సరాల వారికి సీనియర్ విభాగంలో పోటీలు ఉంటాయని అన్నారు. చెస్, క్యారం, షాట్ పుట్, రన్నింగ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాస్థాయి విజేతలకు రాష్ట్రస్థాయి పోటీల్లో అవకాశం ఉంటుందని తెలిపారు. దివ్యాంగులు, దివ్యాంగ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఈ పోటీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మానేరు రివర్ ఫ్రంట్‌కు జగపతిరావు పేరు పెట్టాలి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః సుదీర్ఘ కాలం పాటు ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా మార్క్ ఫెడ్ చైర్మన్ గా పని చేసి ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించిన, కరీంనగర్ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ సీనియర్ నేత దివంగత నాయకుడు వెలిచాల జగపతిరావు పేరును కరీంనగర్ లోని మానేరు రివర్ ఫ్రంట్ కు పెట్టాలని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ వై సునీల్ రావు తో పాటు పలువురు ముఖ్య నేతలకు వెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండి ఖషిద్, పులి నరసింహారావు డైరెక్టర్ చిందం శ్రీనివాస్ వినతి పత్రాలు అందజేశారు. తిమ్మాపూర్ లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు, కరీంనగర్లో గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావుకు వినతి పత్రాలు అందజేశారు. జగపతిరావు అందించిన సేవలకు గానూ మానేరు రివర్ ఫ్రంట్ కు ఆయన పేరు పెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కరీంనగర్ నగర పరిధిలో జగపతిరావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలాన్ని కేటాయించాలని కోరారు.

జగపతిరావు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపించారని పేర్కొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో జగపతిరావు అనేక



అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టారని వివరించారు. మార్క్ ఫెడ్ చైర్మన్ గా రైతుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేశారని, వారి అభ్యున్నతికి అనేక విప్లవాత్మక కార్యక్రమాలను రూపొందించి అమలు చేసిన ఘనత జగపతి రావుకే దక్కుతుందని పేర్కొన్నారు. జగపతిరావు 1972 నుంచి 1977 వరకు జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, 1978 నుంచి 1984 వరకు ఎమ్మెల్సీగా, 1989 నుంచి 1994 వరకు కరీంనగర్ ఎమ్మెల్యేగా పనిచేశారని తెలిపారు. జగపతిరావు కాంగ్రెస్ పార్టీ చాలా సీనియర్ నేత, డైనమిక్ లీడర్ అని పేర్కొన్నారు. అనేక బృహత్తరమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని, కరీంనగర్ ప్రజలు ఆయనను ప్రజాబంధు అని పేరు గడించారని గుర్తు చేశారు. అదేవిధంగా మాజీ మేయర్ డి. శంకర్,మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ షమీ, కాంగ్రెస్ సీనియర్ నేత ఆకారపు భాస్కర్ రెడ్డికి కూడా వెలిచాల సాధన సమితి ప్రతినిధులు వినతిపత్రాలు అందజేశారు. వారు కూడా తమ వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్ష ..





కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:జిల్లాలో గ్రూప్-3 పరీక్ష మొదటిరోజైన ఆదివారం ప్రశాంతంగా జరిగింది. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. హాల్ టికెట్, గుర్తింపు కార్డు పరిశీలించి.. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే అభ్యర్థిని లోనికి పంపించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్



దేశాయ్(స్థానిక సంస్థలు) జిల్లాలోని తిమ్మాపూర్ లో ఉన్న శ్రీ చైతన్య, వాగేశ్వరి, విట్స్ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రంలోని ట్రినిటీ కాలేజీ, భగవతి హై స్కూల్, ఫండుస్ హై స్కూల్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ లు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో ప్రశ్నాపత్రాలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల సీలు ను అదనపు కలెక్టర్, ఆర్డీఓ మహేశ్వర్, ఏసీపీ విజయ్ కుమార్, పరీక్ష రీజినల్ కో-ఆర్డినేటర్లు వరలక్ష్మి, సతీష్ సమక్షంలో తీశారు. అనంతరం అధికారులు.. స్ట్రాంగ్ రూమ్ ల నుంచి పోలీసు బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలను తరలించారు. సీఐలు కోటేశ్వర్, విజయ్ కుమార్, జాన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటె%శీ%డెంట్ కాళీ చరణ్ తదితరులు ఉన్నారు.



## వైవిధ్యమైన కవితల సమాహారం హృదయ విరులు




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: భిన్నమైన అంశాలతో , వైవిధ్యమైన కవితలతో కూడినది హృదయ విరులు కవితా సంపుటియని కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు నాళేశ్వరం శంకరం అన్నారు.భవానీ సాహిత్య వేదికపై వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన ఆదివారం రోజున స్థానిక ఫిలిం భవన్ లో జరిగిన సాహిత్య సభకు ముఖ్య అతిథిగా హాజరై వర్ధమాన కవయిత్రి మాంకాలి సుగుణ రచించిన హృదయ విరులు కవితా సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక అంశాలు,దేశభక్తి, అనుబంధాలు, కుటుంబ సంబంధాలతో పాటు కార్మికులు,రైతులు,సైనికులు, ప్రకృతి తదితర అంశాలు కవితా సంపుటిలో చోటు చేసుకున్నాయని,తన మనసులో కలిగిన భావాలను అక్షరాలుగా కూర్చి కవితలుగా అందించిందని అన్నారు.విశిష్ట అతిథిగా హాజరైన సినీగీత రచయిత,నటులు, గాయకులు తెలుగు విశ్వవిద్యాలయం బంగారు పతక గ్రహీత సాదనాల వేంకటస్వామి నాయుడు మాట్లాడుతూ ప్రగతిశీల భావాలతో, సామాజిక బాధ్యతతో, ప్రకృతి పట్ల ఎనలేని మమకారంతో రాసిన కవితల సమాహారమే హృదయ విరులు అని,కవులు అధ్యయనంతో తమ కవిత్వాన్ని మెరుగుపరుచుకోవాలని అన్నారు. ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ సుగుణ హృదయం నుండి విరిసిన విరులే ఈ కవితలని అన్నారు.

## మాలల సింహగర్జన కరపత్రం ఆవిష్కరణ



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: డిసెంబర్ 1న హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్ లో మాలల సింహ గర్జన పేరుతో భారీ బహిరంగ సభ జరుగుతుందని మాలల ఐక్యత అభివృద్ధి కమిటీ సలహాదారులు కొరివి వేణుగోపాల్,కన్వీనర్ ఈసారి జనార్ధన్, కో కన్వీనర్ లు హర్ష మల్లేశం, గంట శ్రీనివాస్, సరిళ్ళ ప్రసాద్, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర కో చైర్మన్ నల్లాల కనకరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక ప్రెస్ భవన్ లో మాలల సింహ గర్జన కరపత్రమును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి అన్నారు. మాలలపై చేస్తున్న విషప్రచారాన్ని తిట్టుకొట్టాలన్నారు. డిసెంబర్ 1 హైదరాబాదుకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా మాలలంతా ఐక్యమై వేల సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడంలో మాలలంతా ముందుండి పోరాటం చేయాలన్నారు. ఈ మీడియా సమావేశంలో సలహాదారులు మేడి రాజ వీరు, నక్క రాజయ్య, కుక్కల లక్ష్మి రాజం, రాష్ట్ర సీనియర్ మాల సంఘాల నాయకులు మొగురం రమేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కాడే శంకర్, కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు వెన్నం రాజ మల్లయ్య, కార్పొరేటర్ చంద్రమౌళి, ఎస్సీ వర్గీకరణ పోరాట కమిటీ ఉమ్మడి జిల్లా కరీంనగర్ కన్వీనర్ దాసరి దశరథం, నాయకులు తళ్ల వెంకటేష్, రోడ్డ శ్రీనివాస్, మద్దాల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



## నెరవేరిన నిర్వాసితుల కల..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ గారి నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి మిడ్ మానేరు నిర్వాసితులకు ఇండ్లను మంజూరు చేయాలని కోరిన కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మెల్యేలు..ముంపు గ్రామాల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ఎమ్మెల్యే లు,నేతలు తెలంగాణ రాష్ట్రం లోని రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలం మన్వాడ గ్రామంలో మానేరు నదిపై 2,00,000 హెక్టార్లకు సాగు నీటిని అందించడం కోసం మిడ్ మానేరు ప్రాజెక్టు కు 2005 కాంగ్రెస్ ప్రభుత్వ శంకుస్థాపన చేసింది.. నాటి ప్రభుత్వం సహాయంతో ప్రాజెక్టు పూర్తయినప్పటికీ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నివాసాలు కోల్పోయిన 10683 కుటుంబాలకు గతంలో 5987 ఇండ్లు మంజూరు అయ్యాయి.. మిగతా నిర్వాసితుల పక్షాన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ గారు గత దశాబ్ద కాలంగా రాజీలేని పోరాటం చేస్తున్నారు.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలు ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ప్రత్యేకంగా కలిసి నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ వేములవాడ పర్యటనలో భాగంగా వేములవాడ రాజన్న సాక్షిగా మిడ్ మానేరు భూ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేస్తామని ఐదు లక్షల రూపాయలు ప్రతి నిర్వాసితుల కుటుంబాలకు అందజేస్తామని చెప్పి మోసం చేసిన విషయాన్ని రేవంత్ రెడ్డి గారికి గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో నిర్వాసితులకు న్యాయం చేయాలని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరడంతో సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం నేడు మిడ్ మానేర్ నిర్వాసితులకు 4696 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది.తెలంగాణ రాష్ట్ర సర్కార్ జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, కరీంనగర్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.



# క్రీడలతో ఐక్యతాభావం పెంపు

- కరివేద సదాశయం స్ఫూర్తివంతం
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: క్రీడల వల్ల ఐక్యత భావాన్ని పెంపొందించడం సాధ్యపడుతుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలోని ఎస్సారెస్పీ మైదానంలో చింతగుట్ట గ్రామానికి చెందిన దివంగత కరివేద సదాశివరెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల ప్రగతికి తోడ్పాటు అందించిన సదాశివరెడ్డి పేరిట క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ముదావహమని పేర్కొన్నారు. రైతుల విషయంలో ఆయన చూపించే శ్రద్ధ, తోడ్పాటు అందరికీ స్ఫూర్తివంతమన్నారు. క్రీడల వల్ల విద్యార్థులు, యువతి యువకుల్లో ఐక్యమత్యాన్ని పెంపొందించవచ్చన్నారు.ముఖ్యంగా క్రికెట్ టోర్నమెంట్ లు యువకుల్లో ఐక్యతను పెంచుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ టోర్నమెంట్లు విరివిగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

అనంతరం ఈ టోర్నమెంట్ విజేత మొగిలిపాలెం జట్టుకు, రన్నరప్ తురకల మద్దికుంట జట్టుకు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ కప్పుతోపాటు ప్రైజ్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గోపగాని సారయ్య, మాజీ మండలాధ్యక్షుడు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి పార్టీ నాయకులు కీసర సంపతి, బండారు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# 25వ తేదీన సీఎం పర్యటన అడ్డుకుంటాం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:దపెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిదొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు. నగరంలోని బీసీ సంక్షేమ కార్యాలయంలో బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదని ఈనెల 25వ తేదీన సీఎం పర్యటన సందర్భంగా విద్యార్థులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు , నిరసన కార్యక్రమంతో సీఎం రేవంత్ రెడ్డి గారిని అడ్డుకుంటామని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ , జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ , విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నా రోజు రాకేష్ చారి పాల్గొంటారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు అనేకమైన సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కనీసం స్పందించడం కూడా లేదన్నారు రాష్ట్రంలో 8 వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉందన్నారు రాష్ట్రంలో ఉన్నటువంటి బిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేవన్నారు విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం వలన తెలంగాణ రాష్ట్రంలో అనేకమైన సమస్యలు కూరుకుపోయాయి అన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పైన స్పందించి రాష్ట్రములో ఉన్నటువంటి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు లేదంటే బీసీ సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోకల విజయ్ , కొట్టే శివ, బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# నటనంటే ప్రాణం






కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఆయనకు నటనంటే ప్రాణం, ప్రజాసేవే ఆయన అభిమతం. ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగం. కవి, రచయిత, లఘు చిత్రాల నటుడు.. దీనికి తోడు సామాజిక బాధ్యత. స్వార్ధ చింతనే ప్రధాన గుణంగా నడుస్తున్న ప్రస్తుత రోజుల్లో వృత్తిపరంగా వ్యక్తిపరంగా సమాజ హితమే పరమావధిగా ముందుకు సాగుతున్న వ్యక్తి పసుల రవికుమార్. కరీంనగర్‌కు చెందిన రవికుమార్ పుట్టింది పేద కుటుంబంలో కావడంతో కష్టసుఖాలు, అర్ధాకలి రోజులు చవి చూసిన వాడిగా కష్టాల్లో ఉన్న పేదలకు చైతనైన సహాయాన్ని అందిస్తూ అండగా నిలుస్తున్నారు. నిజమైన కర్మయోగి తోటి వారి పట్ల కరుణ, సహానుభూతితో సేవ చేయగలడని ఆయన విశ్వసించారు. అదే స్ఫూర్తితో రవికుమార్ అనేక మంది అభాగ్యులకు సహాయాన్ని, సహకారాన్ని, కరోనా సమయంలో అనాధలకు అన్నాన్ని అందించి వారికి అండగా నిలబడ్డారు. పేపర్ బాయ్ నుండి ప్రభుత్వ ఉద్యోగిగా..కరీంనగర్‌లోని పోచమ్మ వాడకు చెందిన దుర్గమ్మ, రాజమల్లు దంపతులకు జన్మించిన రవికుమార్ చిన్నప్పటి నుండి కష్టాల బాటలోనే పయాణం సాగించారు. ఆర్ధిక ఇబ్బంధుల మధ్య అతి కష్టంగా పదవ తరగతి వరకు చదువు సాగగా తరువాత పేవర్ బాయ్‌గా, రోజువారి కూలీగా పనిచేసాడు, తరువాత ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించారు. చిన్ననాటి నుండి తాను పడ్డ బాధలను, అనుభవించిన కష్టాలు తన చివరంటూ గుర్తుంటాయని, నా లాంటి పరిస్థితుల్లో ఉన్న వారిని తనకు చేతనైనంత వారకు ఆదుకోవాలన్నదే తన ధ్యేయం అని చెప్పే రవికుమార్ ఎంతో మంది పేదలకు అండగా నిలబడ్డారు, ఆర్ధికంగా సహయం అందించారు.

## సాహిత్యంపై మక్కువ..

ప్రస్తుతం కరీంనగర్‌లో ఎక్సైజ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రవికుమార్‌కు చిన్నప్పట్టి నుండి సాహిత్యం పై మక్కువ, తీరిక సమయాల్లో తన బాధలు, తోటి వారి కష్టాలకు, సామాజిక రుగ్మతలపై స్పందిస్తూ వాటికి అక్షర రూపమిస్తు తన రచనలతో అందరిని ఆలోచింపజేస్తున్నాడు.

## సన్మానాలు, సత్కారాలు

రవికుమార్ చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలను, రచనలను గుర్తించిన పలు సంస్థలు, కళా, సాహితీ సంస్థలు అనేక అవార్డులతో సత్కారించాయి. జగిత్యాలకు చెందిన కళాశ్రీ సంస్థ రాష్ట్రస్థాయిలో ఉగాధి పురస్కారంతో ఘనంగా సత్కారించింది.
గానకోకిల కళానిలయం సంస్థ ఆయన చేసిన సేవలను అభినందిస్తూ సత్కరించింది.
కరీంనగర్ అంబేద్కర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు రమణారెడ్డి నుండి సత్కారం అందుకున్నారు. జగిత్యాల గానకోకిల కళానిలయం తన ముప్పై ఏళ్లు ఉత్సావాల సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ చేతుల మీదుగా సత్కారించింది.



వాస్తు, ఆగమ శాస్త్రపండితులు నమిలికొండ రమణాచార్య స్వామి చేతుల మీదుగా ఉగాధి పురస్కారాలు అందుకున్నారు. కరీంనగర్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ అసోసియేషన్ అధ్యక్షులు నగేష్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మానం అందుకున్నారు.
జ్ఞాన పీఠ అవార్డు గ్రహీత సి. నారాయణరెడ్డి జయంతి సందర్భంగా కవి రత్న పురస్కారాన్ని అందుకున్నారు. కళాశ్రీఆర్ట్ థియేటర్ వారి అలిశెట్టి ప్రభాకర్ స్మారక రాష్ట్రస్థాయి పురస్కార కరీంనగర్ అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ చేతుల మీదుగా అందుకున్నారు. సామాజిక సేవకుడిగా శాఖ మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీధుగా సన్మానం పొందారు.
ఎక్సైజ్ శాఖలో విధులు నిర్వహిస్తు సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగం పంచుకుంటున్న పసుల రవికుమార్ ను కరీంనగర్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కె ఏ బి శాస్త్రి ఎక్సైజ్ అధికారుల సమక్షంలో జ్ఞాపిక అందజేసి సన్మానించారు.
వేములవాడలో అహెూ హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ పురస్కారాన్ని హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్, సినీ నటుడు ఆర్ నారాయణ మూర్తి చేతుల మీదుగా అందుకున్నారు.
గోదావరిఖనిలో కళా నిలయం స్వచ్ఛంద సంస్థ వారిచే జవహర్ లాల్ నెహ్రూ జీవన సాపల్య పురస్కారాన్ని సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్ రమేష్ బాబు, ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదగా అందుకున్నారు. ఇండియన్ ఐకాన్ అవార్డును, జవహర్లాల్ నెహ్రూ జీవన సాఫల్యం అవార్డును, కాకతీయ మహానంది అవార్డు, అంజలి మీడియా ఫౌండేషన్ అవార్డు, నీకోసం మేము స్వచ్ఛంద సంస్థ మదర్ తెరిసా అవార్డుతోపాటు ఎన్నో సంస్థల నుండి అనేక అవార్డులు అందుకున్న పసుల రవికుమార్ ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారుల సన్మానం ప్రశంసలు అందుకొని హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఉత్తమ సామాజిక సేవకుడు అవార్డు అందుకొని స్ఫూర్తిదాయకం నిలిచారు
సేవతోనే సంతృప్తి పసుల రవికుమార్, కవి, రచయిత, నటుడు, దర్శక నిర్మాత, సంఘ సేవకులు, సేవ చేయడంలో ఉన్న తృప్తి మరెందులో లేదు. కష్టమంటే ఏమిటో తెలిసిన వాడిని అందుకే అనాధలకు, అన్నార్ధులకు, సహాయాన్ని అందిస్తున్నాను. సాహితీ పుస్తకాలు ఎక్కువగా చదివేవాడిని, నా ఆలోనలకు అక్షర రూపం ఇస్తునే సామాజిక రుగ్మతలపై చైతన్యం తీసుకు రావడానికి లఘు చిత్రాలను నిర్మిస్తు, ధర్శకత్వం వహిస్తునే పలు లఘు చిత్రాల్లో నటించాను. నటిస్తున్నాను.





